# వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 217 గురువారం | 29 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


## ధరణి గైడ్ లైన్స్ జారీ




8లో..

- త్వరలో ధరణిపై కొత్త సర్క్యులర్..
- కిందిస్థాయిలోనే అనేక అంశాలు పూర్తయ్యేలా..
- అప్రూవ్ చేసినవి ఈజీ..

# అంతా.. నా ఇష్టం

## మత్స్య శాఖలో వేధింపుల పర్వం





మత్స్య శాఖలో ఓ అవినీతి తిమింగలం రాజ్యమేలుతోంది. పదేళ్లుగా ఆ శాఖను భ్రష్టు పట్టిస్తు మత్స్య శాఖకే మచ్చ తెస్తుంది... సాధారణ బదీలీలలో సైతం స్థాన చలనం లేకుండా ఒకే చోట తిష్ట వేసి మహిళా ఉద్యోగినుల పట్ల తన పైత్యం ప్రదర్శిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులకే సవాల్ విసురుతోంది. దీంతో ఆ అధికారిపై చర్యలకు ఉన్నతాధికారులు సైతం జంకుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

వరంగల్ జిల్లా మత్స్య శాఖలో ఆ ఉన్నతాధికారి తీరు ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. మహిళా ఉద్యోగులపై వేధింపులు పెరగడంతో ఆయన బండారం రచ్చకెక్కింది. పదేళ్లుగా ఓకే చోట పనిచేయడం తోపాటు హనుమకొండ జిల్లా మత్స్య శాఖకు ఆయనే ఇంచార్జిగా వ్యవహరిస్తుండటంతో అతడి ఆగడాలకు అంతే లేకుండా పోతోంది. మహిళా ఉద్యోగుల పట్ల ఆయన మసలే తీరు జుగుప్సాకరంగా మారింది. దీంతో బాధితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక వారిలో వారే మధనపడుతూ పనిచేస్తున్నారు. కొందరైతే ఉద్యోగం వదిలేయడానికి కూడా సిద్ధపడ్డారంటే అక్కడి పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇంతా జరుగుతున్నా పై అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. - వరంగల్ వాయిస్, ప్రతినిధి

- మహిళా ఉద్యోగులపై ఉన్నతాధికారి తీరు
- అతగాడిపై ఫిర్యాదులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- పదేళ్లుగా ఒకే చోట కొలువు...

వివరాలు 2లో..

## తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్



2లో

- ప్రకటనను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- 11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు
- మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తుల స్వీకరణ




2లో

## సంత్ సేవాలాల్ చూపిన మార్గం అనుసరణీయం

- అధికారికంగా సేవాలాల్ మహారాజ్ జయంతి
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



8లో..

## మడికొండ పోలీస్ స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీ

- శాఖపరమైన సమస్యలపై ఆరా
- పెండింగ్ కేసులపై చర్యలకు సూచన




# అంతా.. నా ఇష్టం

మత్స్య శాఖలో వేధింపుల పర్వం
మహిళా ఉద్యోగులపై ఉన్నతాధికారి తీరు
అతగాడిపై ఫిర్యాదులు
పట్టించుకోని ఉన్నతాధికారులు
పదేళ్లుగా ఒకే చోట కొలువు...

**వరంగల్ వాయిస్, ప్రతినిధి :** మత్స్య శాఖలో ఓ అవినీతి తిమింగలం రాజ్యమేలుతోంది. పదేళ్లుగా ఆ శాఖను భ్రష్టు పట్టిస్తు మత్స్య శాఖకే మచ్చ తెస్తుంది... సాధారణ బదిలీలలో సైతం స్థాన చలనం లేకుండా ఒకే చోట తిష్ట వేసి మహిళా ఉద్యోగినుల పట్ల తన పైత్యం ప్రదర్శిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులకే సవాల్ విసురుతోంది. దీంతో ఆ అధికారిపై చర్యలకు ఉన్నతాధికారులు సైతం జంకుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

వరంగల్ జిల్లా మత్స్య శాఖలో ఆ ఉన్నతాధికారి తీరు ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. మహిళా ఉద్యోగులపై వేధింపులు పెరగడంతో ఆయన బండారం రచ్చకెక్కింది. పదేళ్లుగా ఒకే చోట పనిచేయడం తోపాటు హనుమకొండ జిల్లా మత్స్య శాఖకు ఆయనే ఇంచార్జిగా వ్యవహరిస్తుండటంతో అతడి ఆగడాలకు అంతే లేకుండా



పోతోంది. మహిళా ఉద్యోగుల పట్ల ఆయన మసలే తీరు జుగుప్సాకరంగా మారింది. దీంతో బాధితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక వారిలో వారే మథనపడుతూ పనిచేస్తున్నారు. కొందరైతే ఉద్యోగం వదిలేయడానికి కూడా సిద్ధపడ్డారంటే అక్కడి పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇంతా జరుగుతున్నా పై అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం పలు అనుమానాలను రేకెత్తిస్తోంది.

## మహిళా ఉద్యోగులపై వేధింపులు..

సదరు అధికారి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తమ కార్యాలయ సిబ్బంది, మహిళా ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారింది. మహిళా ఉద్యోగుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, తీవ్ర పదజాలంతో దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మహిళా ఉద్యోగులకు ఆమోదయోగ్యం కానీ వికృత చేష్టలు చేస్తూ తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాడని సదరు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము మత్స్యశాఖలో పని చేసే వాతావరణం లేకుండా ఆ అధికారి చేస్తున్నారని మండిపడుతున్నారు. ఆయన ఇంచార్జిగా ఉన్న హనుమకొండ మత్స్య శాఖలో ఫిషరీస్ అసిస్టెంట్ ఉద్యోగం చేస్తున్న ఒక దళిత మహిళా ఉద్యోగిపై ఆయన ప్రవర్తించిన తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆమె పట్ల దురాలోచనతో నిందించడం, తను చెప్పిన పనికి ఒప్పుకోలేదని తన వర్క్ ఆర్డర్ మార్చి ఇబ్బందులకు గురిచేశాడు. స్త్రీలు పని చేయని చోటులో సదరు మహిళా ఉద్యోగికి విధులు అప్పజెప్పి మానసిక క్షోభకు గురి చేస్తున్నాడు. ఈ విషయంపై పై అధికారులకు ఆ మహిళా ఉద్యోగి ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఆ అధికారి ఇంకా రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారని సదరు మహిళా ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేస్తోంది.

## అధికారి లీలలు అన్నీ ఇన్నీ కావు..

వరంగల్ జిల్లా మత్స్య శాఖ అధికారిగా కొనసాగుతున్న సదరు అధికారి లీలలు అన్నీ ఇన్నీ కావు. కారుణ్య



నియామకం కింద ఉద్యోగం పొంది అనతి కాలంలోనే పదవులు పొంది ఆ శాఖనే శాసించే స్థాయికి ఎదిగాడు. తనకు ఉన్న పలుకుబడిని ఉపయోగించి పదేళ్ల నుంచి ఒకే చోట కదలకుండా ఉన్నారు. ఎన్ని అవినీతి, మహిళా ఉద్యోగులపై వేధింపుల ఆరోపణలు వచ్చినా పై అధికారులు కూడా స్పందించడానికి జంకుతారంటే ఇతగాడి పైరవీ, పలుకు బడి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పైగా హనుమకొండ ఇంచార్జి డీఎఫ్ఓగా కూడా విధులు నిర్వహిస్తుండటం గమనించవలసిన విషయం. రాష్ట్ర స్థాయి మత్స్య శాఖలో ఉన్న కొంతమంది ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకున్న ఇతడు. తను ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు. దీంతో ఇతగాడి అక్రమాలపై ఎన్ని ఫిర్యాదులు వెళ్లినా కమిషనర్ వరకు చేరకుండా ఓ ఇద్దరు అధికారుల మేనేజ్ చేస్తున్నారని సమాచారం.

## అవినీతి ఆరోపణలు..

గత ప్రభుత్వంలో పలు రాజకీయ నాయకుల అండదండలతో మత్స్యశాఖ పరిధిలోని ముదిరాజ్, బెస్త, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారిని భయభ్రాంతులకు గురి చేసి వారి నుంచి సభ్యత్వాల రూపేణ అనధికారికంగా రూ.3000 చొప్పున వసూలు చేశారు. ఉచిత చేప పిల్లల సరఫరా పంపిణీలో భాగంగా కాంట్రాక్టర్లతో కుమ్మక్కై వారి నుంచి కమిషన్లు తీసుకొని చెరువులోకి చేప పిల్లలు చేరకుండానే మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## పదేళ్లుగా ఒకే చోట..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 33 జిల్లాల్లో 32 మంది జిల్లా అధికారులు బదిలీలు కాగా ఒక్క వరంగల్ జిల్లా అధికారి మాత్రమే ప్రధాన కార్యాలయంలోని కొంతమంది అధికారుల అండదండలతో అర్థబలంతో ఇంకా కొనసాగుతుండటం విశేషం. జిల్లా స్థాయిలోని కలెక్టర్ ను, సొంత శాఖలోని ఇతర ఉన్నతా అధికారులను, కమిషనర్ ను, ఇతర అధికారులను తన శాఖలోని చిన్న స్థాయి ఉద్యోగుల వద్ద తీవ్రమైన అసభ్య పదజాలంతో దూషిస్తూ తన బలుపును ప్రదర్శించడం కొసమెరుపు. తనను ఎవరూ ఏమీ చేయలేరని చెబుతూ ఆ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. ఇలాంటి ఏమాత్రం విచక్షణ లేని, అవినీతి అధికారిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని, మత్స్యశాఖ ఉద్యోగులను, కార్మికులను కాపాడి తగిన న్యాయం చేయాలని బాధిత ఉద్యోగులు, వ్యక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## విచారణకు అడ్డంకులు..

సదరు అధికారిపై బాధిత మహిళా ఉద్యోగుల ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా సహాయక అధికారిణి నీరజను విచారణ అధికారిగా నియమించారు. అయితే విచారణ అధికారి నీరజ విచారణ సరిగా చేయకుండా ఆమెపై కూడా జిల్లా మత్స్య శాఖ అధికారి రాజకీయ ఒత్తిడిలు తెస్తున్నట్లు తెలుస్తోంది.

# సంత్ సేవాలాల్ చూపిన మార్గం అనుసరణీయం

**వరంగల్ వాయిస్, ములుగు :** సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 285 జయంతి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సంత్ సేవాలాల్ జయంతి పురస్కరించుకొని శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ 18వ శతాబ్దంలోనే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు.అహింసా మార్గాన్ని అవలంబించాలని, అనర్థాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహి స్తోందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా లో సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణం కోసం గతంలో కేటాయించిన స్థల పరిశీలన చేసి 15 రోజులలో శంకుస్థాపన చేయించుట కు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారా జాతి అభివృద్ధికి, వారి అభ్యున్నతికి 22 సూత్రాలను అందించారని అన్నారు. భాష వేషము కట్టుబొట్టు మన సాంప్రదాయాలు, మన పద్ధతులు కూడా కాపాడుకుంటేనే మనం పలానా ట్రైబల్ ఒక లంబాడిగా గుర్తింపు



ఉంటుందని అన్నారు. ఏదైనా మారాలంటే మనమండే మారాలని, దానికోసం వారు చూపిన బాటలో నడవాలని అన్నారు. సామాజికంగా గిరిజనులు ఇంకా ఎదగాలన్నారు. సేవాలాల్ మహారాజ్ చెప్పిన విధంగా సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ, చదువు వలననే ఏ జాతి అయినా బాగుపడుతుందని, చదువు, ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని, అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్ఫూర్తి తీసుకోవాలన్నారు. జిల్లాలో గిరిజన అధికారులు సామాజిక అభివృద్ధి అంశాలలో చొరవ తీసుకోవాలని, సంత్ సేవాలాల్ చూపిన ఆశయాలను అందరి సహకారంతో సాధించాలని, గిరిజన జాతి అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ, బంజారా జాతి సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలని, మద్య మాంసాలకు దూరంగా ఉండాలని, ఆయన ఆశయాలను సాధించి బంజారా సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్, డీడీ పోషం, డీఎస్పీ రవీందర్, బంజారా ముఖ్య స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** నిరుద్యోగులకు తీపి కబురు అందింది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న వారికి తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. డీఎస్సీ నోటిఫికేషన్ ను సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో విడుదల చేశారు. 11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో స్కూల్ అసిస్టెంట్ 2,629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి. గతంలో అప్లై చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వాళ్లు మాత్రం రూ.1000 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మార్చి 4వ తేదీ నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 చోట్ల ఆన్ లైన్‌లో డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష తేదీలను త్వరలో ప్రభుత్వం ప్రకటించనుంది. అభ్యర్థుల వయోపరిమితిని 18 ఏళ్ల నుంచి 46గా నిర్ధారించారు. కాగా గతేడాది సెప్టెంబరు 6న 5 వేల 89 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటనను ఫిబ్రవరి 28 బుధవారం రాత్రి రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా పోస్టులను అదనంగా పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది. వీటిల్లో గత కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన 5,089 పోస్టులు కూడా ఉన్నాయి. ఈ పోస్టులకు అదనంగా 4,957 టీచర్ పోస్టులు, మరో 1, 016 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు కలిపి మొత్తం 11, 062 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీచేసింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు.




మే నెలలో డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించే అవకాశం ఉన్నది. మొత్తం 10 రోజుల పాటు ఈ పరీక్షలు జరుగుతాయి. ఒకే అభ్యర్థి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్‌లో గణితం, ఫిజిక్స్ వంటి వివిధ సబ్జెక్టులకు పోటీపడనున్న నేపథ్యంలో పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దాదాపు 4 లక్షల మంది ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులయ్యారు. వాళ్లంతా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రశ్నపత్రాలు మొదలుకొని ఫలితాల వరకూ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఇందులో భాగంగా సాఫ్ట్‌వేర్ రూపకల్పనపై మరింతగా దృష్టి పెట్టారు. పాస్‌వర్డ్స్, ఆన్‌లైన్ వ్యవస్థ భద్రతాంశాలను ఉన్నతాధికారులు సమీక్షించారు. సాంకేతిక విభాగంలో ప్రైవేటు సంస్థల పాత్ర ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు విద్యాశాఖ సిబ్బందిని ఆదేశించారు. కీలకపాత్ర పోషించే అధికారులు ప్రతి అంశాన్నీ పరిశీలించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.

## సవార్ లచ్చమ్మ పండుగ ఉత్సవాలు

### హాజరైన ఎమ్మెల్యే మురళి నాయక్



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండల కేంద్రంలోని శ్రీరామగిరి గ్రామంలో సావర్ లచ్చమ్మ పండుగ సందర్భంగా ఊరి ప్రజల ఆహ్వానం మేరకు మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ మురళి నాయక్ సావర్ లచ్చమ్మ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అలాగే సావర్ లచ్చమ్మ నూతన గుడిని ప్రారంభించారు. ఆ తర్వాత స్థానిక ప్రజలు ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ ఇంత పెద్ద పండుగకు నన్ను స్వాగతించిన శ్రీరామగిరి ఎస్సీ కాలని ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రారంభమైన మేడారం హుండీల లెక్కింపు

### హుండీలలో నకిలీ నోట్లు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మేడారం హుండీల లెక్కింపు గురువారం ప్రారంభమైంది. హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపంలో హుండీ కానుకల లెక్కింపునకు ఏర్పాటు చేశారు. 518 హుండీలను 10 రోజుల పాటు లెక్కించనున్నారు. మొదటి రోజు లెక్కింపులో అంబేద్కర్ ఫొటోతో ఉన్నరూ.100 నకిలీ నోట్లు కనిపించాయి. ఇప్పటి వరకు తెరిచిన హుండీలలో ఆరు నకిలీ నోట్లు కనిపించాయి. అంబేద్కర్ ఫొటోను కరెన్సీపై ముద్రించాలని ఆ నోట్లు హుండీలో వేసిన వారు డిమాండ్ చేశారు.

## తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా కందగట్ల సురేశ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా, రాష్ట్ర గణిత ఫోరంలలో వెన్నంటి ఉండి సేవలు అందిస్తున్న కందగట్ల సురేశ్ ను జడ్పీహెచ్ఎస్ వనస్థలిపురం, హైదరాబాదులో ఇటీవల జరిగిన తెలంగాణ గణిత ఫోరం(టీ ఎంఎఫ్) రాష్ట్రస్థాయి ఎన్నికలలో మొదటి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తద్వారా హనుమకొండ జిల్లాకు రాష్ట్రంలో సముచిత స్థానం ఏర్పడింది. సురేశ్ ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వడ్డేపల్లి, హనుమకొండలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. వీరి ఎన్నిక పట్ల హనుమకొండ జిల్లా గణిత ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు తౌటం భాస్కర్, బోయినపల్లి మహేష్, కోశాధికారి పుల్లూరి మల్లికార్జున్, కంది శ్రీనివాస్ రెడ్డి, రఘురామ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందరా చార్యులు, సమస్త జిల్లా గణిత ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. జిల్లాకు సముచిత స్థానం కలిగినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## రేపు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ లోని 17వ డివిజన్ పరిధిలో బొల్లికుంట రైతు వేదికలో రేపు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంటెస్ట్ కార్పొరేటర్ అభ్యర్థి పసునూరి వేణుగోపాల్ (సల్మాన్) తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి, తహసీల్దార్ హాజరవుతారని తెలిపారు. కాబట్టి, డివిజన్ పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల లబ్ధి దారులు, గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

# మానవ విజ్ఞానానికి చదువే మూలం

### విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** చదువు ప్రతి మనిషికి మూడో కన్నులాంటిదని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు అన్నారు. గురువారం భీమారం పల్లెవెల్లుల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం, రాబోయే పరీక్షలు సన్నద్ధతపై అవగాహన సదస్సు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రిన్సిపాల్ ఏ హేమలత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అనిల్ చందర్ రావు మాట్లాడుతూ నేడు శాస్త్రవేత్తలు అంతరిక్షప్రయోగాలు, సాగర గర్భాల లోతు తెలుసుకొని అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేస్తున్నారంటే అందుకు చదువు ప్రధాన కారణమన్నారు. చదువును ఏ రోజైతే నిర్లక్ష్యం చేస్తామో భవిష్యత్ అంధకారమని, చదువు పట్ల శ్రద్ధ ఆసక్తి కనబరిచి తల్లి తండ్రులు కన్న కలలు నెరవేర్చాలని విద్యార్థులను కోరారు. తరగతి గదిలో అధ్యాపకులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని భవిష్యత్ దిశా నిర్దేశం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్ లో ఎదగాలంటే విద్యార్థి దశ ప్రధానమని ఆ దశలో ప్రతి విద్యార్థికి స్వేచ్ఛ ఉంటుందని, అయితే ఆ స్వేచ్ఛ ఇతరులకు ఆటంకంగా ఉండకూడదన్నారు. ఉన్నతమైన భావాలతో ఆశయాలతో ఎదగాలని ప్రయోజకులు కావాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని సమాజ హితం కోరే వారుగా ఉండాలని ఆకాంక్షించారు. నేర్చుకోవాలి, తెలుసుకోవాలి అనే తపన నిరంతరం కొనసాగాలని, అప్పుడే విజయం వరిస్తుందని అన్నారు. సామాజిక సేవా కార్యకర్త ఎన్ఆర్ఐ నెమురుగొమ్ముల మహేష్ రావు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కృషి చేస్తే విజయం వరిస్తుందని, ఉన్నత స్థానంలో నిలవాలని, ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో ప్రేరణ తరగతులు నిర్వహించి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తున్నామని అన్నారు. ప్రిన్సిపాల్ ఏ హేమలత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ రాధాకృష్ణ, డీసీపీయూ సోషల్ వర్కర్ జి సునీత, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ బి జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నుల పంపిణీ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు సామల వీరేశం జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల భిక్షపతి గురువారం పరీక్ష ప్యాడ్లు, రెండు పెన్నులను బహూకరించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ సామల భిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి పరీక్షలలో 10/10 జీపీఏ సాధించాలని కోరారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉపాధ్యాయులకు పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.వెంకటేశ్వరరావు, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు కే శ్రీనివాస్, జి సదానందం, హాజీముద్దీన్, రాజబాబు, రావు సత్య ప్రసాద్, ఉదయశ్రీ, శేఖర్ బాబు, లీలావతి, యోగిత, కిరణ్మయి, దుర్గ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడినే మరోసారి ప్రధాని




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మరోసారి ప్రధాని నరేంద్ర మోడిని చేసేందుకు లోక్ సభ నియోజకవర్గ ప్రజలు కలిసి రావాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భద్రాచలం నుంచి వరంగల్ భద్రకాళి దేవాలయం వరకు బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్రకు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకోవడంతో పార్టీ శ్రేణులు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం సెంటర్ లో నిర్వహించిన బహిరంగ సభలో అయన మాట్లాడుతూ అవినీతి రహిత పాలనను కొనసాగిస్తూ దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి , గల్ఫ్ దేశాల నుంచి అత్యున్నత పురస్కారం పొందిన గొప్ప నాయకుడు ప్రధాని మోదీ అని ప్రశంసించారు. బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని, ఉజ్వల పథకం 11కోట్ల గ్యాస్ కనెక్షన్లు , మహిళల ఆత్మగౌరవం కోసం 11కోట్ల మరుగు దొడ్లు, 4 కోట్ల గృహ నిర్మాణలు చేపట్టారని తెలిపారు. ఇవే కాకుండా జాతీయ రహదారుల విస్తరణ, రైల్వేస్టేషన్ల ఆధునీకీకరణ చేపట్టి మోదీ పేదల పక్షపాతిగా పనిచేస్తున్నారని అన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణంతో దేశంలో రామరాజ్యానికి పునాది ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ప్రమోద్ రెడ్డి, ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెల్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ల ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం కోరారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జె. కిషన్ రావు, డా. టి. మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లపెల్లి శివకుమార్, శ్రీకాంత్, గంగాధర్, అనిల్, సుమంత్, కేశోజు రమేష్, పోశాలు, గ్రామస్తులు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

## ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ గురువారం పోలీస్ అధికారులతో నెల వారి నేరసమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్ లో (అండర్ ఇన్వెస్టిగేషన్) ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, నేరస్తులను న్యాయస్థానం ముందు హాజరుపరచాలని యస్ హెచ్ఓలకు సూచనలు చేశారు. ఎన్ బీడబ్ల్యూఎస్ ఎగ్జిక్యూషన్, మిస్సింగ్ కేసులలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కేసులో ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, యూఐ కేసులు పరిమిత లిమిట్స్ లో ఉండాలని సూచించారు. వచ్చే నెల 9న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో వీలైనన్నీ ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. యస్ హెచ్ఓలు తమ, తమ ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ఆయా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్ ను దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు, సిబ్బంది 24/7 అందుబాటులో ఉండాలని, ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి ఎన్నికల కమిషన్ ఆధీనంలో విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు. సిబ్బంది ఎవరూ కూడా విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని, పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళిని తెలుసుకొని ఉండాలన్నారు. గత ఎన్నికలలో జరిగిన లోపాలను అధిగమించి, పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించుకునేలా అధికారులు అందరు కృషి చేయాలన్నారు. స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్, ఇతర జిల్లాలతో సరిహద్దు చెక్ పోస్ట్ లతో పాటు ఎస్.హెచ్ఓలు తమ తమ ఏరియాలలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ఎలాంటి అక్రమ రవాణాకు తావులేకుండా చూడాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, శిక్షణ ఐపీఎష్ పండరి చేతన్, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, తొర్రూరు డీఎస్పీ సురేష్ పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 90శాతం రాయితీ

## మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి పన్ను బకాయిదారులు ఆస్తి పన్ను బకాయిపై విధించే వడ్డీ పై 90 శాతం రాయితీ ప్రభుత్వం ప్రకటించిందని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను చెల్లింపునకు మరో నెల రోజులు గడువు ఉన్నందున ఈ నేపథ్యంలో ప్రజలకు వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించిన వారికి మాత్రమే ఈ వడ్డీ రాయితీ అమలవుతుందన్నారు. పాత బకాయిలపై కేవలం 10 శాతం వడ్డీ ఒకేసారి చెల్లించేలా వన్ టైం స్కీం తీసుకొచ్చినట్లు తెలిపారు. 2023 మార్చినాటికి ఆస్తి పన్ను, వడ్డీ, జరిమానాలు చెల్లించిన వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని, వారు చెల్లించిన 90 శాతం వడ్డీ మొత్తాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నులో రాయితీ కల్పించనున్నట్లు తెలిపారు .

# గీత కార్మికుడి మృతి



**వరంగల్ వాయిస్, పరకాల :** నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన మార్కా ఉమేష్(48), తండ్రి శంకరయ్య గీత వృత్తినే నమ్ముకుని కుటుంబ సభ్యులతో జీవన సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 27 మంగళవారం వృత్తిరీత్యా కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాస్తు మోకు జారి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తోటి గీత కార్మికులు హుటాహుటిన పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందంటూ ఉన్నత వైద్య పరీక్షల నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించగా 29 గురువారం బాధితుడు ఉమేష్ గౌడు చికిత్స పొందుతూ మరణించినట్లు ఎంజీఎం వైద్య సిబ్బంది తెలిపినట్లు రాయపర్తి గీత కార్మిక సంఘం అధ్యక్షుడు మార్క తిరుపతిగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కల్లుగీత వృత్తినే నమ్ముకుని కుటుంబాన్ని సాదె పెద్ద దిక్కు ఉమేష్ తాడిచెట్టు పైనుంచి పడి మరణించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఉమేష్ కుటుంబానికి భరోసా ఇస్తూ తగిన న్యాయం చేయాలని కోరాం

# బాల కుమారస్వామి జాతరకు మంత్రి సీతక్కకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, ములుగు :** సమ్మక్క సారలమ్మ జాతర అనంతరం ఆదివాసీలు జరుపు కొన్ని చిన్న చిన్న జాతర్లలో ఒకటైన బాలగోముడు అలియాస్ బాల కుమారస్వామి జాతరను మార్చ్ 6 నుంచి 9 వరకు నిర్వహించనున్నందున గ్రామస్తులైన డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో పూజారుల సంఘం సభ్యులు కొట్టెం సారయ్య కొట్టెం రాజులు ఆహ్వాన పత్రికను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు అందజేశారు. గురువారం 7న ఉదయం తొమ్మిది గంటల 15 నిమిషాలకు దేవుడిని గుడికి తీసుకొచ్చే సమయంలో రావాలని కోరారు. జాతరకు వచ్చి విజయవంతం చేయాలని మంత్రిని ఆహ్వానించారు.

# కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**వరంగల్ వాయిస్, మరిపెడ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ (టీఎస్ఆర్టీసీ) అధ్వర్యంలో ఇంటింటికీ కార్గో సేవలు అందుబాటులోకి వచ్చాయని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఖమ్మం రీజియన్ ఏఏఎంటీ పవన్ కుమార్ కోరారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లో కార్గో సేవలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్గో సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా కార్గో సేవలు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆఫీస్ నెంబర్8121864692, 7670938727, వేలాద్రి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 9154298758లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలోశ్రావణ్ కుమార్, వేలాద్రి, సాయిచంద్ పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ బాధితుడికి అప్పగింత



**వరంగల్ వాయిస్, మడికొండ :** మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సరం డిసెంబర్ 11న ఉత్తరప్రదేశ్ కు చెందిన జయ ప్రకాష్ అనే వ్యక్తి మడికొండలోని ఓం గ్రానైట్ వద్ద తన మొబైల్ పోగొట్టుకోగా, పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారన్నారు. దానిని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మడికొండ పోలీసులు గుర్తించి బాధితుడు జయ ప్రకాష్ కు బుధవారం అప్పగించామని మడికొండ సర్కిల్ ఇన్ స్పెక్టర్ డి. ప్రతాప్ తెలిపారు. టెక్నాలజీతో మొబైల్ ఫోన్ గుర్తించి తనకు అందించిన మడికొండ పోలీసులకు బాధితుడు జయప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారన్నారు. మడికొండ సబ్ ఇన్‌స్పెక్టర్ దివ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సీతక్క



**వరంగల్ వాయిస్, ములుగు :** వెంకటా పూర్ మండలం బూర్గుపేట గ్రామానికి చెందిన బినవేని శ్రీలత, ఆనందపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మీ, ఆకులవారి పల్లి గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ లు మరణించగా గురువారం వారి కుటుంబాలను రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, మాజీ కేంద్ర మంత్రి పొరిక బలరాం నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు స్టేషనరీ అందజేత




**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పెద్దకోడేపాక ఉన్నత పాఠశాలలో గ్రామ ఎన్ఆర్ఐ కొండ ప్రభాకర్, కృపాకర్ సోదరులు పాఠశాలలోని పదో తరగతి చదివే విద్యార్థులకు ప్యాడ్ లు, జామెట్రీ బాక్సులు పెన్నులు అందజేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం కాసర్ల చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో మెరుగైన జీపీఏ సాధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ మాజీ సర్పంచ్ అబు ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అవసరాల కోసం అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫాదర్ విజయ్ కుమార్ ఇకలేరు..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దీనజన బాంధవుడు డాక్టర్ కొమ్మారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి (68) అనారోగ్యంతో చికిత్ర పొందుతూ గురువారం హైదరాబాద్ మెడికేర్ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు. సాయంత్రం ఆయన భౌతిక కాయాన్ని కాజీపేట ఫాతిమానగర్ లోని బిషప్ హౌజ్ కు తరలించారు. అక్కడ ఫాదర్లు, సిస్టర్లు, బ్రదర్స్, ఆయన శిష్యులు, అభిమానులు తరలివచ్చి నివాళులర్పించారు. ఫాదర్ డాక్టర్ కె. విజయ్కుమార్ అంత్యక్రియలు శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు నిర్వహించనున్నట్లు బిషప్ హౌజ్ వర్గాలు తెలిపాయి.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

## ఎస్సై దూదిమెట్ల నరేష్



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని రఘునాథపల్లి నూతన సబ్ ఇన్ స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ అన్నారు. గురువారం సాయంత్రం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్లో ఆయన సబ్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పేదల తరుపున పోరాడేది కమ్యూనిస్టులే



### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### సిరబోయిన కర్ణాకర్ వెయ్యి మందితో సీపీఐలో చేరిక

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం హనుమకొండ కేయూ రోడ్డు జంక్షన్ నుంచి సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హనుమాన్ నగర్ నుంచి కేయూ రోడ్డులోని శారద ఫంక్షన్ హాల్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిరబోయిన కర్ణాకర్ సహా వెయ్యి మంది బీఆర్ఎస్ నుంచి సీపీఐలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సీపీఐలోకి సాదరంగా ఆహ్వానించిన అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అధికారం కోసమే పని చేస్తున్న పార్టీలకు ఎన్నికలపుడే ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయని, కానీ ఎర్రజెండా పార్టీలు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాయని అన్నారు. దేశంలో వందేళ్లుగా అనేక త్యాగాలతో పునీతమై సజీవంగా ఉన్న పార్టీ సీపీఐ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడింది సీపీఐ అన్నారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం లక్షలాది మందిని సమీకరించి భూపోరాటాలు నిర్వహించిన చరిత్ర సీపీఐదని అన్నారు. హనుమకొండలో బీఆర్ భగవాన్ దాస్ లాంటి నాయకులు పేదలను సమీకరించి గుడిసెలు వేయించారని, సీపీఐ నాయకులు పేదల గురించే ఆలోచిస్తారన్నారు. గాలి, నీరు, భూమి,ఆకాశం ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యమన్నారు. అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే ఉన్నా ప్రజలందరి గొంతుకగా నిలిచారని, కార్మిక, శ్రామికుల గళాన్ని వినిపిస్తున్నారని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమిలో భాగంగా వరంగల్ ఎంపీ స్థానాన్ని కూడా అడుగుతున్నామని, వరంగల్ స్థానం గెలిపించుకునేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలని కోరారు. తిరిగి మాతృ సంస్థలో చేరిన సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్ మాట్లాడుతూ తామంతా తిరిగి మాతృ సంస్థ సీపీఐలోకి రావడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో పార్టీ ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చినా విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షత వహించగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, షేక్ బాష్ మియా, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఏశబోయిన శ్రీనివాస్, బుస్సా రవీందర్, కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, గన్నారపు రమేష్, గుండె బద్రి, లలిత, రమ, రవి, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తొర్రూరు పీహెచ్ సీలో గురువారం నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజం అనేక రుగ్మతులతో సతమతమవుతుందని, 1990 సంవత్సరంలో భారత దేశ వ్యాప్తంగా పోలియో నిర్మూలనకై బృహత్తర మైన కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల వయసు కలిగిన ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయడం వలన 100 శాతం శాశ్వత పోలియో నిర్మూలన అవుతుందని ఈ సందర్భంగామంగళపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. తొర్రూరు మండల కేంద్రంలోని యూపీఎస్సీ హాస్పిటల్ లో గురువారం ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు , అంగన్వాడి టీచర్లు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రతినిధుల అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు, ఇతర పౌర సమాజం సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గడిచిన అనేక దశాబ్దాలుగా ఈ దేశంలో చిన్నపిల్లలు పోలియో బారిన పడి ఇబ్బందులు పడుతూ జీవించారు. ఇకముందు అలాంటి ఇబ్బందులు లేకుండా చిన్నపిల్లలు స్వేచ్ఛగా జీవించేలా చేయలాని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ ముదిరాజ్ డాక్టర్ జల్విత, డాక్టర్ ప్రియాంక, సీనియర్ మెడికల్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీరాజ్ డిపార్ట్ మెంట్, రెవెన్యూ డిపార్ట్ మెంట్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న డీపీఓకు జర్నలిస్టుల సన్మానం



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా నుంచి బదిలీపై వెళ్తున్న డీపీఓ వెంకయ్యను గురువారం జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. అనంతరం డీపీఓ మాట్లాడుతూ దాదాపు ఐదు సంవత్సరాల నుంచి ములుగులో నిధులు నిర్వహించి అభివృద్ధికి ఎంతో కృషి చేశానని తెలిపారు. ఈ జిల్లాను వదిలి పోవాలంటే చాలా బాధగా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరిగా ఉంటుందని చెప్పారు. ములుగు జిల్లా నుంచి మేడ్చల్ జిల్లాకు పోవడం చాలా బాధగా ఉందని, అయినా కానీ ఎవరిని మర్చిపోనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు పాల్గొన్నారు.

# పరకాల ఎస్సీ సెల్ కార్యకర్తల మీటింగ్

### హాజరైన డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ పార్లమెంట్ పరిధిలోని పరకాల నియోజకవర్గం కేంద్రంలో ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ముఖ్య కారణం దళితులు, 95 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేశారన్నారు. దళిత, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంఘాలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. స్థానిక శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పేదలను ఆదుకునే నాయకుడని, పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడే నాయకులను కాపాడుకునే నాయకులు అని రామకృష్ణ అన్నారు. ఈ సమావేశంలో పరకాల మండల అధ్యక్షుడు చంద్రమౌళి, ఇనుగుల రమేష్, మోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు నందిపక భాస్కర్, కార్యదర్శి మహేందర్, జిల్లా నాయకులు జగన్ గౌడ్, మహేష్ గౌడ్, జిల్లా మైనారిటీ, బీసి, ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తాగునీటి కొరత రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పంచాయతీ, మున్సిపల్ అధికారులు, నీటిపారుదల ఇంజినీరింగ్, మిషన్ భగీరథ అధికారులతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరథ అధికారులతో ప్రస్తుత నీటి నిల్వలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి కొరత రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బోర్ల పనితీరుపై నివేదికలు ఇవ్వాలని, మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలోని త్రాగునీటి వనరులను తక్షణమే పునరుద్ధరించాలన్నారు. ప్రైవేటు బావులను గుర్తించాలని, తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అధికారులు నీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పైపులైన్లు పర్యవేక్షించాలని, లీకేజీలను గుర్తించి నీరు వృథా కాకుండా సత్వరమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈఓ రమాదేవి, సీపీఓ సుబ్బారావు, ఇరిగేషన్ ఈఈ సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్న కాంగ్రెస్

### జీర్ణించుకోలేని కేసీఆర్, కేటీఆర్, హరీష్

### కాంగ్రెస్ జిల్లా నాయకుడు సాయిలి ప్రభాకర్

**వరంగల్ వాయిస్, పరకాల :** ఆర్థిక వనరులను సృష్టించుకుంటూ సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకెళ్తుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు సాయిలి ప్రభాకర్ అన్నారు. దీన్ని జీర్ణించుకోలేని కేసీఆర్, కేటీఆర్, హరీష్ లు ప్రభుత్వంపై చౌకబారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు స్వేచ్ఛ లేకుండా ధర్నా చౌక్ ను కూడా ఎత్తివేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రగతి భవన్ చుట్టూ ఉన్న ముళ్లకంచెలను పీకి ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చి మంత్రులను కూడా పోనీయని ప్రగతి భవన్ ను సామాన్య మానవుడు పోయే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశారని కొనియాడారు. అదేవిధంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్థిక వనరులను సృష్టించుకుంటూ మహిళలకు బస్సు ఫ్రీ, ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు రూ.500 కు గ్యాస్ కలెక్షన్, మిగతా సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తూ ఉద్యోగ అవకాశాలను చేపడుతూ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటిస్తూ ప్రభుత్వం సమన్వయంతో పని చేస్తుందన్నారు. దీంతో బీర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పడిన పది రోజుల నుంచే విమర్శలు గుప్పిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ఇంతవరకు అసెంబ్లీలో అడుగు పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. ఇది సరైనది పద్ధతి కాదని, ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.

# న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంను విజయవంతం చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, వరంగల్ :** త్వరలో ప్రారంభం కానున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం(ఎన్ ఐఎల్ పీ) ప్రారంభంపై గురువారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం లో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఐఎల్ పీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 15 సంవత్సరాలపైన వయస్సు గల నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. అక్షరాస్యతను పెంపొందించడం ,క్రిటికల్ లైఫ్ స్కిల్స్, వృత్తి నైపుణ్యాల ను అభివృద్ధి పర్చడం, ప్రాథమిక విద్య,చదువు కొనసాగించేలా చూడడం వంటి ఐదు ప్రధాన అంశాలను ప్రామాణికం తీసుకొని ఇంటింటి కి సర్వే నిర్వహించి జిల్లాలో 15 సం.పైబడిన 19808 మందిని గుర్తించడం జరిగిందని తెలిపారు. యూడైస్ యాప్ ద్వారా వారి వివరాలు నమోదు చేసి , ఆన్ లైన్ ద్వారా బోధన తరగతులు నిర్వహించిన అనంతరం పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తించి సర్టిఫికెట్ అందజేయబడుతుందని తెలిపారు. అక్షరాస్యులు కానివారు నేరుగా మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని, ఈ స్కీం ప్రధానంగా బోధన, అభ్యాసం కోసం స్వచ్ఛందంగా అందించే సేవలపై ఆధారపడి ఉంటుందని, కాబట్టి, వలంటీర్లు కూడా యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ



కార్యక్రమంలో డీఈఓ వాసంతి, డీఆర్డీఓ కౌసల్య, జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, డీఐఓ మాధవ రావు, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ పాల్గొన్నారు.

### ఆస్తి పన్నుపై 90శాతం వడ్డీ మాఫీ..

ఆస్తి పన్ను పై 90 శాతం వడ్డీ మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని బల్దియా ఇంచార్జి కమిషనర్ పి. ప్రావీణ్య తెలిపారు. మున్సిపాలిటీల్లో ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలపై విధించిన వడ్డీలో 90 శాతం మాఫీచేస్తూ ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారని, 2023- 24 ఆర్థిక సంవత్సరానికి చెందిన వడ్డీ మాఫీ 90 శాతం చేస్తున్నట్లు, మిగతా 10 శాతం వడ్డీని వన్ టైమ్ సెటిల్ మెంట్(ఓటీఎస్)లో భాగంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**వరంగల్ వాయిస్, సంగెం :** మండల కేంద్రంలో శాంతి మండల సమైక్య కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వీవోఏలకు, సీసీలకు లఖ్ పతి దీదీ శిక్షణ కార్యక్రమం ఏపీఎం డి.కిషన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఫామ్ ఏపీఎం సుధాకర్ తెలిపారు. మహిళలు జీవనోపాధి కల్పించాలని ఉద్దేశంతో గేదెల పెంపకం, డైరీ, చేపలు, కూరగాయల సాగు, సోలార్, టైలర్, ఎంబ్రాయిడరీ, పండ్ల అమ్మకము, కిరాణా షాపులు, జనరల్ స్టోర్స్, వస్త్ర దుకాణాలు, మహిళలను ప్రభుత్వం లక్షాధికారులను చేయడంలో భాగంగా ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు ఆదాయం వచ్చే పనుల వైపు జీవనోపాధులు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్న లక్ష్యంతో మహిళా సంఘాల పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంగెం బ్రాంచ్ మేనేజర్ అనిల్ సిసిలు బి సురేశ్ , జి కుమార స్వామి, జి ఏలియా, ఎస్ రాజయ్య, వి.స్వరూప రాణి, టి కృష్ణమూర్తి, సుజాత, కృష్ణ, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# తుది దశకు చేరుకున్న క్రికెట్ టోర్నమెంట్

**వరంగల్ వాయిస్, స్పోర్ట్స్ :** గత నాలుగు రోజులుగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా ప్రాంగణం వేదికగా రాము మిత్ర మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న రాము స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు తుది దశకు చేరుకున్నాయి. పోటీల్లో భాగంగా గురువారం రోజు పలుజట్ల మధ్య క్వార్టర్ ఫైనల్స్ పోటీలు నిర్వహించినట్లు పోటీల నిర్వహణ కన్వీనర్ బండారి ప్రభాకర్ తెలిపారు. అలాగే శుక్రవారం సెమీఫైనల్స్ ఫైనల్స్ నిర్వహిస్తామని సాయంత్రం పోటీలు విజేతగా నిలిచిన వారికి నగదు బహుమతితో పాటు ట్రోఫీలు అందజేస్తామని పోటీల నిర్వాహకులు జిల్లా క్రికెట్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి మారినేని ఉదయభాను రావు తెలిపారు.

### క్వార్టర్ ఫైనల్ ఫలితాలు..

గురువారం జరిగిన పోటీల్లో బట్టర్ ఫైనల్లో తలపడిన జట్లు ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి. మొదటి మ్యాచ్ లో తలపడిన విటల్ లెవెన్ జట్టు 11 పరుగుల ఆధిక్యతతో జెర్సీ జట్టుపై విజయం సాధించి సెమీఫైనల్ కు చేరింది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన చిర్ర జెర్సీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 69 పరుగులు చేసి తొమ్మిది వికెట్లు కోల్పోయింది. తర్వాత బ్యాటింగ్ చేసిన విటల్ 11జట్టు పది ఓవర్లలో 73 పరుగులు చేసి ఏడు వికెట్లు కోల్పోయింది. ఈ జట్టులో తిరుపతి ఐదు వికెట్ల తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. రెండో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో తలపడిన బిబి లెవెల్ జట్టు 11పరుగుల ఆధిక్యంతో హూజ్ నెక్స్ట్ జట్టుపై నెగ్గి సెమీ ఫైనల్ కు చేరుకుంది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన బీబీ 11 జట్టు నిర్ణీత పది ఓవర్లలో 106 పరుగులు చేసి తొమ్మిది వికెట్లు కోల్పోయింది. తర్వాత బ్యాటింగ్ చేసిన హూస్ నెక్స్ట్ జట్టు పది ఓవర్లలో 96 పరుగులు మాత్రమే చేసి ఆరు వికెట్లు కోల్పోయి ఓటమిపాలైంది. ఈ మ్యాచ్లో వాసిం 29 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు.

# పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి పాటుపడాలి

## సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ అభినందనీయం

## టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** దేశంలో బాలికా విద్యకు బాటలు పరిచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత అన్నారు. టీపీటీఎఫ్ మహబూబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చి 10న నిర్వహించనున్న సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ-మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను తొర్రూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ శతాబ్దాలా కాలానికి ముందే విద్యను పంచడానికి ఎన్నో అవరోధాలను, దాడులను ఎదుర్కొన్న ధీరవనిత అని కొనియాడారు. కేవలం విద్య కోసమే కాకుండా ఆనాడు సమాజంలో నెలకొని ఉన్న సాంఘిక దురాచారాలకు గుర్తు చేశారు. అలాంటి గొప్ప వాళ్ళ అధ్యయనం, విగ్రహాలు ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయని, పూలే విగ్రహాన్ని నెలకొల్పడం అభినందనీయమని అన్నారు. విగ్రహాన్ని నెలకు కొలపడం కాకుండా వారి ఆశయ సాధనకు ఉపాధ్యాయ లోకం పనిచేయాలని కోరారు. ఈనెల 10న విగ్రహావిష్కరణ మహిళా సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాలు జల లక్ష్మీనారాయణ, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి. వినోద్ రెడ్డి , తొర్రూరు మండలం ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, దంతాలపల్లి మండల అధ్యక్షుడు తాళ్లూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, యాకయ్య, స్వామి, ప్రవీణ్, జ్యోతి మేడం, షహనా బేగం, రేణుకా దేవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆర్టీఐ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీజేపీ రాష్ట్ర నాయకుడు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.కాళీ ప్రసాద్ రావు మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి భారత్ వంటి అనేక ప్రజాస్వామ్య దేశాలలో సమాచార హక్కు ప్రాథమిక హక్కులలో భాగంగా అత్యంత విలువైన మానవ హక్కుగా గుర్తించారన్నారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పథకాల గురించి అవగాహన పెంచుకోవడానికి కూడా సమాచార హక్కు ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని శక్తివంతమైన సాధనంగా ఉపయోగించాలని, అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, విద్యా అధికారులు, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, మైనింగ్ అధికారులు ,మెడికల్ సిబ్బంది, అంగన్వాడీ ఉద్యోగులు, అన్ని శాఖల అధికారుల సమక్షంలో విద్యార్థులకు, యువకులకు సమాజంలో సమాచార హక్కు చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏఏ కార్యక్రమాలు ప్రజలకు అవసరం పడతాయని అవగాహన సదస్సును ఏర్పాటు చేయుటకు రాష్ట్ర కమిటీ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, నమిండ్ల హరీష్ ,పవన్ కళ్యాణ్, మంద ప్రవీణ్, కాషిపాక సుష్మిత, సిలువేరు సురేశ్, విష్ణు, సంధ్య, భోగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుంటాం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి సాంబరెడ్డి భార్య చిట్టిరెడ్డి సమ్మక్క అనారోగ్యంతో గురువారం మృతి చెందగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల కష్టసుఖాలలో పాలుపంచుకుంటామని తెలిపారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ జిల్లా నాయకులు దుబాసి కృష్ణమూర్తి, పత్తిపాక ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, మండల ఉపాధ్యక్షుడు మారెపెల్లి కట్టయ్య, మండల నాయకులు మారపల్లి వరదరాజు, చిట్టి రెడ్డి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువల పూడికతీత




**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని కోపాకుల చెరువు చివరి ఆయకట్టు పంట కాలువలకు పూర్తిగా పనులను గురువారం మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య , మాజీ జడ్పీటీసీ జున్నుతుల రామిరెడ్డిలు ప్రారంభించారు. లోడి సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో చేపట్టిన పూడికతీత పనులను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో చెరువులు కట్టలకు ఇరువైపులా ఉన్న జంగల్ కటింగ్ తో పాటు రైతుల పంటపొలాలకు సాగునీరు అందించే కాలువలను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. మండలంలో 20 గ్రామ పంచాయతీలలో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో చెరువులు, కాలువలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛంద సంస్థ వారు రైతులకు సహకారం అందించడం ఎంతో శుభ దయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బాసాని ఆర్ల రెడ్డి. కోట నగేష్, బొంత సారయ్య, కుసుమ సురేష్, సురేందర్, పలువురు రైతులు పాల్గొన్నారు.



# విశ్వంభర కోసం ప్రత్యేక సెట్

ఆటా పాటతో సందడిగా సాగుతోంది 'విశ్వంభర' చిత్రీకరణ. హైదరాబాద్ శివార్లలో తీర్చిదిద్దిన ప్రత్యేకమైన సెట్‌లో చిరంజీవితోపాటు, కొద్దిమంది తారాగణంపై ఓ పాటని తెరకెక్కిస్తున్నారు. శోభి నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర'. త్రిష కథానాయిక. యు.వి.క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇషాచావ్లా, సురభితోపాటు మరికొద్దిమంది భామలూ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫాంటసీ అడ్వెంచర్ కథతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: ఛోటా కె.నాయుడు.








# సిన్సియర్ పోలీసాఫీసర్ కథ..

'యానిమల్' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. ప్రభాస్ హీరోగా ఆయన 'స్పిరిట్' తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా సందీప్ వంగా దీని గురించి మాట్లాడారు. ఓ బాలీవుడ్ సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన 'స్పిరిట్'పై స్పందించారు. 'ప్రస్తుతం నేను ప్రభాస్‌తో చేయనున్న సినిమా పనుల్లో బిజీగా ఉన్నాను. అందరూ అనుకుంటున్నట్లు ఇది హారర్ స్టోరీ కాదు. ఓ నిజాయితీ కలిగిన పోలీస్ ఆఫీసర్ కథ. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనంతరం 'యానిమల్ పార్క్'ను రూపొందిస్తా. ప్రస్తుతానికి ఈ అప్‌డేట్ మాత్రమే ఇవ్వగలను' అని చెప్పారు. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో ప్రభాస్ తొలిసారి ఖాకీ దుస్తులు ధరించి, లాఠీ ఝుళిపించనున్నారు. గతంలో నిర్మాత ఈ చిత్రం గురించి మాట్లాడుతూ ఇందులో మునుపెన్నడూ చూడని ప్రభాస్‌ని చూస్తారని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈ చిత్రంపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ పోలీస్ డ్రామాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. ఎనిమిది భాషల్లో ఈ చిత్రం రానుంది. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్' చిత్రంతో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో రొమాంటిక్ హారర్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నట్లు సమాచారం. దీనితో పాటు 'కల్కి 2898 ఏడీ' లో ప్రభాస్ నటిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే 9న విడుదల కానుంది.


# దృశ్యం రీమేక్‌కు హాలీవుడ్ సంస్థ అంగీకారం

మలయాళ, తెలుగు, హిందీ భాషల్లో ఘనవిజయం సాధించిన చిత్రం 'దృశ్యం' ఇప్పటికే పలు రికార్డులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం రీమేక్‌లలో మరో ఘనత సాధించింది. ఏకంగా హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని ఇంగ్లిష్, స్పానిష్‌లలో రీమేక్ చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో హాలీవుడ్‌లో రీమేక్ కానున్న మొదటి భారతీయ చిత్రంగా 'దృశ్యం' నిలిచింది. తొలుత మలయాళంలో రూపొందిన ఈ సినిమా అదే పేరుతో తెలుగు, హిందీలో, 'దృశ్య' పేరుతో కన్నడలో, 'పాపనాశం' పేరుతో తమిళ్‌లో తెరకెక్కి సత్తా చాటింది. దానికి సీక్వెల్‌గా రూపొందిన 'దృశ్యం 2' కూడా విజయవంతమైంది. ఇప్పుడు హాలీవుడ్‌లో ప్రసిద్ధి చెందిన గల్ఫ్ స్ట్రీమ్ పిక్చర్స్, మరో నిర్మాణ సంస్థతో కలిసి 'దృశ్యం' కథలను హాలీవుడ్ ప్రేక్షకులకు అందించనుంది. ఇండియన్ సినిమా నిర్మాణ సంస్థ పనోరమ స్టూడియోస్ నుంచి ఈ చిత్రాల అంతర్జాతీయ రీమేక్ హక్కులను ఆ సంస్థ సొంతం చేసుకుంది. దీంతో హాలీవుడ్ 'దృశ్యం'లో నటీనటులుగా ఎవరు కనిపించనున్నారన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.
ముందుగా.. 'దృశ్యం'ని మోహన్‌లాల్, మీనా ప్రధాన పాత్రల్లో దర్శకుడు జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. తెలుగులో వెంకటేశ్ హీరోగా శ్రీప్రియ పార్ట్ 1 తెరకెక్కించగా, పార్ట్ 2ను జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. హిందీలో అజయ్ దేవ్‌గణ్, శ్రియ ప్రధాన పాత్రల్లో నటించారు.



# తల్లిదండ్రులు కాబోతున్న రణ్‌వీర్-దీపిక

బాలీవుడ్‌లో బెస్ట్ కపుల్‌గా పేరున్న దీపికా-రణ్‌వీర్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు. తాము తల్లిదండ్రులు కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సెప్టెంబర్‌లో డెలివరీ డేట్ ఇచ్చినట్లు దీపిక పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. దీంతో సెలబ్రిటీలు, నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో విడుదలైన 'రామ్ లీలా' కోసం దీపిక-రణ్‌వీర్ తొలిసారి కలిసి వర్క్ చేశారు. ఈ సినిమా టైమ్‌లో దీపికతో ఆయనతో ప్రేమలో పడ్డారు. 2018, నవంబర్‌లో ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్న ఈ క్యూట్ కపుల్ తమ ప్రేమను శాశ్వతమైన అనుబంధంగా మార్చుకున్నారు. ప్రతి సందర్భంలోనూ మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా మెరిసిపోతూ.. ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమను తెలుపుతూ ఉంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దీపిక మాట్లాడుతూ.. 'రణ్‌వీర్‌కు, నాకు పిల్లలంటే చాలా ఇష్టం. పిల్లలతో మా కుటుంబాన్ని పరిపూర్ణం చేసుకోబోయే ఆ క్షణం కోసమే మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. చిన్నప్పట్నుంచి మా అమ్మానాన్నలు నన్ను ఎంతో క్రమశిక్షణతో, వినయంగా పెంచారు. రణ్‌వీర్ కూడా ఇలాంటి వాతావరణంలోనే పెరిగాడు. అందుకే మేమూ మా పిల్లల్ని సెలబ్రిటీ స్టేటస్‌తో సంబంధం లేకుండా సాధారణంగానే పెంచాలనుకుంటున్నాం. మంచి విలువల్ని నేర్పించాలనుకుంటున్నాం' అని తెలిపారు. ఇటీవల వీళ్లిద్దరూ 'కాఫీ విత్ కరణ్ సీజన్ 8'లో పాల్గొన్నారు. వాళ్ల పెళ్లికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డిస్నీహాట్‌స్టార్ వేదికగా ప్రసారమైన ఆ ఎపిసోడ్‌లోనే తొలిసారి వీరి పెళ్లి వీడియో బయటకు వచ్చింది.



# ధరణి గైడ్ లైన్స్ జారీ




**త్వరలో ధరణిపై కొత్త సర్క్యులర్..**
**కిందిస్థాయిలోనే పూర్తయ్యేలా..**
**అప్రూవ్ చేసినవి ఈజీ..**

ధరణి మార్గదర్శకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ధరణి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తహసీల్దార్లు, ఆర్డీవోలకు అధికారాలను బదలాయించింది. జిల్లా స్థాయి అధికారులు, సీసీఎల్ఏ లకు అధికారాలను బదలాయిస్తునట్లు మార్గదర్శకాల్లో పేర్కొంది. ఏ స్థాయి అధికారికి ఎలాంటి అధికారాలు ఉంటాయో ఆ మార్గదర్శకాల్లో వెల్లడించింది.

### త్వరలో ధరణిపై కొత్త సర్క్యులర్..

'భూమాత'ను తీసుకువచ్చే ముందు.. ధరణిలోని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ ప్రక్రియను మార్చి మొదటివారం నుంచి ప్రారంభించాలని అనుకుంటోంది. అయితే మండల స్థాయిలో పరిష్కార బాధ్యతలను తహశీల్దార్లకు అప్పగించాలని సర్కారు భావిస్తున్నట్లు తెలిసింది. ఆ పై ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలో పరిష్కారానికి ధరణి కమిటీ సభ్యులు, సీసీఎల్ఏ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. నేడు మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు సమాచారం. దాదాపుగా మండల, డివిజన్ స్థాయిలోనే పని పూర్తయ్యేలా గైడ్ లైన్స్ తయారు చేస్తున్నట్లు తెలిసింది.

### కిందిస్థాయిలోనే పూర్తయ్యేలా..

ఏ పని ఎవరు చేయాలి? ఏయే పనులను కలెక్టర్‌కి అప్పగించాలి? సీసీఎల్ఏ దాకా వచ్చే జఠిలమైన సమస్యలు ఏమిటి? అన్న అంశాలపై బుధవారం కసరత్తు జరిగింది. ఇందులో అనేకాంశాలు కింది స్థాయిలోనే పూర్తి చేయాలన్న ఏకాభిప్రాయానికి ధరణి కమిటీ, అధికారులు వచ్చినట్లు తెలిసింది. అయితే ఆర్వోఆర్ 2020 చట్టం ద్వారా బాధ్యతలు లేదా అధికారాలు అప్పగింతపై అనుమానాలు ఉన్నాయి.

### తహశీల్దార్లకు అధికారాలు చట్ట ఉల్లంఘన

తహశీల్దార్లకు నిర్ణయాత్మక అధికారాలను కట్టబెట్టడం ద్వారా చట్ట ఉల్లంఘన అవుతుందన్న చర్చ నడుస్తున్నది. అయితే దీనికి మధ్యే మార్గంగా కనీసం పెండింగ్ దరఖాస్తుల వరకు వేగవంతంగా పూర్తయ్యేటట్లుగా సర్క్యులర్ జారీ చేయనున్నట్లు సమాచారం. నేడో, రేపో సీసీఎల్ఏ నుంచి మండల స్థాయి హెల్ప్ డెస్కుల నిర్వహణ, దరఖాస్తుల పరిష్కారానికి తహశీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్లు సత్వరం చేయాల్సిన పనులపై ఆదేశాలు అందనున్నాయి.

### రిపోర్ట్ పంపింది వారే..

భూ సమస్యలకు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్నా ఆ సమస్యల పరిష్కారానికి తహశీల్దార్లే కలెక్టర్లకు రిపోర్టులు పంపారు. పెండింగ్ దరఖాస్తులపైనా నివేదికలు పంపి నెలలు గడుస్తున్నది. ఇన్నేళ్లుగా సీసీఎల్ఏ, కలెక్టర్ల స్థాయిలో పెండింగ్ పెట్టుకున్నారు. ఇప్పుడా దరఖాస్తుల పరిష్కార బాధ్యతలను తహశీల్దార్లకే అప్పగించడం ద్వారా ఈజీగానే పరిష్కరించవచ్చునే అభిప్రాయం ధరణి కమిటీ సభ్యులకు ఉంది. తహశీల్దార్లకు వాటిపై అవగాహన ఉంటుంది. పైగా దరఖాస్తుదారుడు మండల స్థాయిలో అధికారిని స్వయంగా కలిసి సమస్యను చెప్పుకునేందుకు కూడా వెసులుబాటు కలుగుతుంది. కొన్నింటిని మాత్రమే కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలో పరిష్కరించేందుకు మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు సమాచారం.

### వాటితోనే ఇబ్బంది

డేటా కరెక్షన్, ల్యాండ్ మ్యాటర్ సమస్యల పరిష్కారం కష్టంగా మారింది. పెరిగిన భూ విస్తీర్ణంతో సర్వే నంబర్ల మిస్సింగ్, ఎక్కువ/తక్కువ సవరణలు చేయలేకపోతున్నారు. అసాధ్యమేం కాదు. కానీ పాత రికార్డులన్నీ వెరిఫై చేసే సిబ్బంది అవసరమని అధికారులు అంటున్నారు. ఏ రైతు ఖాతా నుంచి అమ్మేసిన భూమిని తొలగించాలో డేటా వెతికితే సవరణ చేయడం కష్టం కాదు. అయితే ప్రతి సంవత్సరం రికార్డును పరిశీలించి అధికంగా పడిన రైతు ఖాతా నుంచి తొలగించొచ్చు. కానీ ఇప్పటి దాకా ఈ దరఖాస్తులను పెండింగ్ పెట్టారు. ఆఖరికి డేటా తప్పుగా పడిందంటూ లిఖితపూర్వకంగా రాసిచ్చిన బాధితులకు కూడా న్యాయం చేయడం లేదు. తప్పొప్పుల సవరణ బాధ్యతలను కలెక్టర్లకు అప్పగించారు. కానీ తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తూ రెండేండ్లుగా రైతులను తిప్పించుకుంటున్న కలెక్టర్లు, తహశీల్దార్లు ఉన్నారు. ఇప్పుడీ స్పెషల్ డ్రైవ్ లో ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

### అప్రూవ్ చేసినవి ఈజీ..

తమ పాసు పుస్తకం/ధరణి పోర్టల్ లో సర్వే నంబరు మిస్సయ్యిందని, విస్తీర్ణం తక్కువ పడిందంటూ టీఎం 33 కింద వేలాది అప్లికేషన్లు వచ్చాయి. వాళ్ల ఫైళ్లను పరిశీలించి కొనుగోలు లేదా వారసత్వంగా వచ్చిన భూమి అని, విస్తీర్ణం తక్కువగా పడిందని, సర్వే నంబరు మిస్సయ్యిందన్న మాట వాస్తవమేనంటూ తహశీల్దార్లు రిపోర్టు చేస్తున్నారు. ఆఖరికి రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు ఫీల్డ్ మీదికి వెళ్లి ఖాతాలో పేర్కొన్నట్లుగా విస్తీర్ణం ఉందా? లేదా? అని పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో విచారించి పంపిన నివేదికల ఆధారంగానే కలెక్టర్లు అప్రూవ్ చేశారు. ఐతే జిల్లా కలెక్టర్ అప్రూవ్ చేశారంటూ ధరణి పోర్టల్ స్టేటస్ రిపోర్టులో కనిపిస్తున్నది. కానీ నెలలు గడిచినా సీసీఎల్ఏ మాత్రం అప్రూవ్ చేయలేదు. ఫైళ్లు చూసి సర్వే నంబరులోని మొత్తం విస్తీర్ణాన్ని లెక్కించి అదనంగా ఉందంటూ తిరస్కరించిన ఉదంతాలు ఉన్నాయి. మేం కొనుగోలు చేశాం. పొషెషన్ లో ఉన్నాం. రండి చూసుకోండంటూ వేడుకున్నా .. మాకేం తెలియదు. ఎవరి ఖాతాలో నుంచైనా తగ్గిస్తే తప్ప మీ విస్తీర్ణాన్ని, మిస్సింగ్ సర్వే నంబర్ ని సరి చేయలేం అంటున్నారు. కానీ కలెక్టర్లు అప్రూవ్ చేసినవి పరిష్కరించడం పెద్ద కష్టం కాదు.

# మడికొండ పోలీస్ స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, కాజీపేట :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం మడికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలతో పాటు వారు నిర్వహిస్తున్న వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలోని కేడీలు, డీసీలు, రౌడీ షీటర్ల కు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ ప్రస్తుతం పెండింగ్ కేసులతో పాటు, నేరాలు,, శాంతి భద్రత నియంత్రణ కోసం ముందుస్తుగా తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాఖపరమైన సమస్యల గురించి సిబ్బందిని పోలీస్ బాస్ అడిగి తెలుసుకున్నారు.

# మేడిగడ్డకు ఎందుకు వెళుతున్నారు..?

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మేడిగడ్డకు బీఆర్ఎస్ నాయకులు ఎందుకు వెళుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ హయాంలోనే నిర్మించిన మేడిగడ్డ కుంగిందని, అన్నారం బ్యారేజీలో పగుళ్లు ఏర్పడినాయని, పైగా మేడిగడ్డను బొందలగడ్డ అని కేసీఆర్ వ్యాఖ్యలు చేశారని, అలాంటి బొందలగడ్డకు ఎందుకు వెళుతున్నారని ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోనే లోపాలున్నాయని స్వయంగా కాగ్ రిపోర్టులోనే అనేక లోపాలు ఎత్తి చూపారని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బీఆర్ఎస్ ప్రజలకు ఏ సమాధానం చెపుతారని ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టి వద్ద 28వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మిస్తే గ్రావిటీ ద్వారా 16 లక్షల ఎకరాలకు నీరందేదని, నేడు 93వేల కోట్లతో కాళేశ్వరం నిర్మించినా సాధించిందేమిటని ప్రశ్నించారు. కాగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలైన ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఒక్కరి ఖాతాలో 15లక్షలు జమచేయడం లాంటివి నెరవేర్చకుండా ప్రజలకు అబద్దాలు చెప్పి, భావోద్వేగాలను రెచ్చగొట్టి తిరిగి అధికారంలోకి రావాలని చూస్తున్నదని, ప్రజలు ఈ సారి వారికి తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి. విజయ సారథి, నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, నాయకులు సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కొట్టెపాక రవి, బాషబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చలో మేడిగడ్డను జయప్రదం చేద్దాం

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాళేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి ప్రజలకు వాస్తవాలను వివరంచడానికి రేపు చలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, డీసీసీబీ చైర్మన్లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో తెలంగాణ భవన్ నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు లో అంతర్భాగం అయిన మేడిగడ్డకు బయలుదేరుతున్నారు. చలో మేడిగడ్డను జయప్రదం చేయడానికి ఏర్పాట్లను సమీక్షించడానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన నివాసంలో గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ముఖ్యుల సమావేశం నిర్వహించారు. చలో మేడిగడ్డ కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ నుండి భూపాలపల్లి వరకు కొనసాగుతుంది. జనగామ, ఘనపూర్, వరంగల్ బైపాస్, గుడేప్పాడు, పరకాల, భూపాలపల్లి మీదుగా కొనసాగుతుంది .దారిపొడవునా భద్రత ఏర్పాట్లు చేయాలని, బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సీపీని కలిసి విజ్ఞప్తి చేశారు. తెలిసి తెలియక మాట్లాడుతున్న కాంగ్రెస్ వాళ్లకు మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు అర్థమయ్యేలా సజీవంగా చూపెడతామన్నారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ మాత్రమే కాదు మూడు బ్యారేజ్ ల సమాహారం. కాళేశ్వరం అంటే 15 రిజర్వాయర్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల ప్రవాహ కాలువలు. కాళేశ్వరం అంటే 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ..240 టీఎంసీల వినియోగం. వీటన్నింటి సమగ్ర స్వరూపమే కాళేశ్వరం ప్రాజెక్టు' అని తెలిపారు. ఈ సమావేశంలో



శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ ,ఎంపీ పసునూరి దయాకర్ ,మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, వరంగల్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి ,పెద్ది సుదర్శన్ రెడ్డి, వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జడ్పీ చైర్మన్లు సుధీర్ కుమార్, గండ్ర జ్యోతి, మాజీ రాష్ట్ర రైతు రుణ విమోచన సమితి కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, రాష్ట్ర నాయకులు భరత్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com